కథ

# కళ్లం

మల్లిపురం జగదీశ్

**నేనక్కడికి చేరుకునేసరికి మధ్యాహ్నమయ్యింది. చుట్టూ కొండలు. కొండల కానుకుని వ్యవసాయ భూములు. మధ్యలో వూరు. దర్భగడ్డితో వేసిన ఇళ్లు, ఎప్పుడో ఐ.టి.డి.ఎ. యిచ్చిన రేకిళ్లు... అక్కడక్కడా స్లాబిళ్లు మూడు రంగుల్ని చుట్టుకుని. వీధులు సిమెంట్ రోడ్లతో విశాలంగా. ఇళ్లముందు పశువులు కట్టిన రాటలు, నిలబెట్టిన నులక మంచాలు... పురాతన జ్ఞాపకాల్ని నెమరు వేసుకుంటున్నట్టుగా. అక్కడక్కడా దిసమొలల్తో అనారోగ్యాన్ని నింపుకున్న పెద్ద పెద్ద పొట్టల్తో ఆటలాడుకుంటూన్న ఆదివాసీ బాలలు... అభివృద్ధికి ఆనవాళ్ళుగా.**

గత వారం రోజులుగా యీ ఏజెన్సీ గ్రామాల్లోనే తిరుగుతున్నాను. ఊపిరాడనివ్వని పనుల్తో యీ ప్రయాణం ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వచ్చింది. నిజానికి యీ ప్రయాణం క్రిందటి వారమే పూర్తి కావాల్సి వుంది. కాని ఒకరోజు తెలంగాణ వాదుల రైల్ రోకోతోను, మరోరోజు సమైక్యవాదుల బస్సుల బందుతోను యిది యిప్పటికి గాని కుదిరింది కాదు. ఒక మిత్రుడి ద్వారా పరిచయమైన యిక్కడి ఒక ఉపాధ్యాయుడి సహాయంతో యీ వూళ్ళన్నీ తిరగ్గలుగుతున్నాను.

ఈ వూళ్ళు, యిక్కడి మనుషులు, చెట్లు, కొండలు అన్నీ చిరపరిచితమైనవిగా అనిపిస్తున్నాయి. ఆకుపచ్చని అడవిలో అనాదిగా నివసిస్తున్న ఆదివాసులు శ్రమించడం తప్ప ఏమీ తెలియని అమాయకులని, వీళ్ళ కష్టాలు, కన్నీళ్ళని కథలు, కథలుగా నా బాల్యంలో విన్నాను. ఆ జ్ఞాపకాల పేరు నాన్న. తన చిటికెనవేలు పట్టుకుని నాకు వూహ తెలిసేంతదాకా ఆ కథలు నన్ను నడిపించేయి. ఉద్యోగం కోసం ఈ కొండల్లో అడుగుపెట్టిన నాన్న వారాంతపు సెలవు దినాల్లో యింటికొచ్చి యిక్కడి సంఘటనలు కథలు కథలుగా చెప్పడం నాకిప్పటికీ గుర్తే. నాన్నెప్పుడూ ఈ నేల గురించే ఆలోచించేవాడు. ఏదో చెయ్యాలనే ఆరాటపడేవాడు. చివరికి యిక్కడే తుది శ్వాస వదలడం నన్నిటు నడిపించింది.

అప్పటినుండీ ఈ ప్రాంతాన్ని చూడాలని, యిక్కడి మనుషుల్ని కలవాలని అనుకున్నాను. ముఖ్యంగా 'సుక్కు'ని.

అతడు నాన్న అనుచరుల్లో ముఖ్యుడు. చాలా సందర్భాల్లో నాన్నను కాపాడేడు. ఒకరోజైతే...

షావుకార్లు, కాంట్రాక్టర్లు నియమించిన రౌడీలు, పోలీసులు వూరిని చుట్టుముట్టేరు. 'గురువేడ్రా?' అని వూరిని ప్రశ్నించేరు. వూరు మౌనం వహించింది. సమాధానం చెప్పమని నానా బీభత్సం చేసేరు. లాఠీలతో కొట్టేరు, యినప బూట్లతో తన్నేరు. పిల్లలు, ఆడవాళ్లని చూడకుండా యింటి బయటకి యీడ్చి యింటింటినీ సోదా చేసేరు.

ఆ రోజు నాన్నని యింటి మిద్దెనెక్కించి నిండు చూలాలైన తన భార్యని చూపించి 'పురుడోసుకుంతంది బాబు వొదిలేయండ'ని తడకలడ్డం పెట్టేడు సుక్కు.

"మన ఏజెన్సీలో పగలు అలికిడి వుండదు సార్. పనులకి ఎలిపోతారు" వివరణ యిచ్చేరు మాష్టారు.

నిజమే.

'ఆ వూళ్ళలో సాయంత్రమే తెల్లవారుతుంది' నాన్న మాట గుర్తొచ్చింది.

కొండ మీద రోజంతా పడిన శ్రమని జీలుగు కల్లుతోనో, యిప్పసారాతోనో సేదదీర్చి వూరు చేరతారు వీళ్ళు సాయంత్ర వేళకి. ఆలమందల అరుపులతో, రేగిన దుమ్ము ధూళితో అలికిడౌతుంది సాయంత్రమే. పిల్లంగోవి పాటో, డప్పుదరువో అందరినీ ఒకచోట కలుపుతుంది. వరసలు పలికిన డప్పుకి, తుడుము జత కట్టి వెంట నడుస్తుంది. వీధి మధ్య ఎగిసిన చలిమంట చుట్టూ వూరు వూరంతా ఒక థింసా నృత్యమౌతుంది. ఆట పాటలతో హోరెత్తిన వూరు ఏ అర్ధరాత్రికో, అపరాత్రికో అడవి వాకిట వేసిన వేకువ ముగ్గౌతుంది.

"మనం సాయంత్రం రావలసింది" ఆలోచనల్ని భగ్నం చేస్తూ అన్నారు మాష్టారు.


"ఏం సార్?' యదాలాపంగా అడిగేను.

"వూళ్ళో ఎవరూ వున్నట్టు లేదు. అంతా పనుల్లో వున్నట్టుంది"

మరి నిన్న? ...ఆ వూళ్లో... అదీ సాయంత్రమే కదా!

ఎలా వుందా వూరు?

యువకులు తూలుతూ... పాన్‌పరాగ్‌లు, ఖైనీలు నములుతూ. వూరి జనం



గడపల్లో రంగుల టీవీల సెట్‌ల ముందు... సీరియళ్ళ ప్రవాహంలో కొట్టుకుపోవడం లేదూ! వ్యాపార ప్రకటనల హోరులో లైవ్ క్రికెట్ మ్యాచ్‌ల్లో మునిగిపోయి, డాన్స్ షోలతో యిళ్ళన్నీ వెలిగిపోతూ, జనం కునుకు తీస్తూ నిర్జీవంగా లేరూ!! గడపల్లో కొన్ని గుంపులు పేకాట ప్రపంచంలో పడి...

నాన్న చెప్పిన సాయంత్రాలు యివేనా?

"ఎవరూ లేరేమిటమ్మా వూర్లో?" చేతిలో చేట, ఒంటినిండా ధూళితో వున్న స్త్రీ ఎదురొస్తే అడిగేరు మాష్టారు.

ఆ ప్రశ్న తనకు కాదన్నట్టు వెళ్ళిపోయిందామె. రెండడుగులు వేసాక వీధి మధ్యలో వెదురు దాగలి మీద కూర్చుని పొగాకు చుట్టుకుంటున్న ముసలాయన్ని చేరేము.

"తాతా ఆరిక 'సుక్కు'న్నాడా?" అడిగేను.

మా యిద్దరినీ మార్చి మార్చి చూసేడు. ముఖం అటు వైపుకి తిప్పుకుని మొలకి చుట్టిన గోచీ గుడ్డలోని దారం తీసి చుట్ట చుట్టడంలో నిమగ్నమైపోయేడు సమాధానమివ్వకుండానే.

"యిక్కడివాళ్ళు కొత్తవాళ్ళతో మాట్లాడడానికి భయపడతారు" అంటూ ముందుకు కదిలేరు మాష్టారు.

నిజమే.

ఈ మౌనం యిప్పటిదా?

దీని వెనుక దాగిన కథలెన్నో!

దశాబ్దాల నాటి వ్యధలెన్నో కదా!!

వీళ్ళతో మాట్లాడకుండా, వీళ్ళ అవసరాలు ప్రభుత్వానికెలా తెలుస్తాయి? వీళ్ళ గురించి తెలుసుకోకుండా వీళ్ళనెలా అభివృద్ధి చేస్తుంది? గిరిజన సంక్షేమం పేరుతో కోట్ల రూపాయల నిధులు ఏమౌతున్నాయి నిధులు ఖర్చైపోతే అభివృద్ధి సాధించినట్లేనా? ఫలితాలు క్రింది స్థాయి వాళ్ళకి అందుతున్నాయో లేదో చూడాల్సిన అవసరం లేదా?

ఎన్నో ప్రశ్నలు. కొన్నిటికైనా సమాధానం దొరుకుతుందనే ఈ దారినెంచుకున్నాను.

నిన్న వెళ్ళిన ఆ వూరి వాళ్ళతో మాట్లాడితే ఆసక్తికరమైన విషయాలు బయట పడ్డాయి.

నలభై కుటుంబాలున్న ఆ గ్రామంలో చాలా మంది భూమి లేనివాళ్ళే. పోడు వ్యవసాయం చేస్తూ, అటవీ ఫలసాయంతో బ్రతుకుతున్నారు. కొండ మీద జొన్నలు, గంటిలు, సామలు, కొర్రలు, వూదలు, చోలు పండిస్తారు. వర్షాధారం. అన్ని పంటలు కలిపి మిశ్రమ పంటలుగా పండించడంతో ఏదీ పూర్తి చేతికందదు. ఆ పంట సంవత్సరం పొడవునా సరిపడాలంటే కష్టం. అమ్మకము, మార్కెట్ సంగతి సరేసరి. అప్పుడే తెలిసింది ఆ వూళ్ళో వారెవరూ మూడు పూటలా తినరని. ఒంటిపూట భోజనమని.



నలభై కుటుంబాలున్న ఆ గ్రామంలో చాలా మంది భూమి లేనివాళ్ళే. పోడు వ్యవసాయం చేస్తూ, అటవీ ఫలసాయంతో బ్రతుకుతున్నారు. కొండ మీద జొన్నలు, గంటిలు, సామలు, కొర్రలు, వూదలు, చోలు పండిస్తారు. వర్షాధారం.

ఆ వూరికి వుత్తర దిక్కున, కొండనానుకుని గెడ్డ ప్రవహిస్తోంది. కొండ ప్రక్కన చెక్‌డామ్ కడితే వాళ్ళ భూములకి నీరందుతుందని ఐ.టి.డి.ఎకి మొరపెట్టుకున్నారు. 'సరే' అని 'చింతమాను కుంకి' దగ్గర చెక్‌డామ్ కట్టేరు. అయితే అది కట్టిన రెండేళ్ళకే కన్నాలు పడి వున్న పొలాల గట్లు కొట్టుకుపోయేయి. అప్పటినుండి వర్షాలు పడే సమయానికి రైతులు వెళ్ళి కన్నాలు కప్పం అలవాటుగా మారిపోయింది. రిపేర్ల కోసం ఎన్ని కాగితాలు పెట్టుకున్నా అధికారుల నుండి ఎటువంటి స్పందనా రాకపోవడంతో ఆ ప్రయత్నమూ మానుకున్నారు.

"నమస్కారమండి" ఓ కుర్రాడు చేతులు జోడిస్తూ కనిపించేడు.

"ప్రసాదూ, ఈ వూరేనా మీది" అంటూ పలకరించేరు మాష్టారు.

"ఔన్సార్"

"వీడు నా స్టూడెంట్ సార్" నాకు పరిచయం చేసేరు మాష్టారు.

"ఏం చేస్తున్నావ్?" అడిగేను.


ఏమీ చెప్పకుండా తల గోక్కున్నాడు ఆ కుర్రాడు.

"అంటే?"

"ఇంటరు అయిపోయింది సార్. డిగ్రీ చదివే స్తోమత లేదు"

"పోనీ ఏదైనా ట్రెనింగ్ చెయ్యలేక






పోయావా?" అన్నాను.

"ఐ.టి.ఐ.లో చేరేనండి. అక్కడ పరీక్షల కోసం రెండు వేలు అడిగేరు. ఇవ్వలేకపోయేను. అదలగుండిపోయిందండి" అంటూ ఇంటివైపు అడుగు వేసేడు.

"రెండు వేలా? ఎందుకు?" అడిగేను వాడిని అనుసరిస్తూ.

"మీకు తెలీందేమిటి సార్?" మంచం వాల్చి కూర్చోమని మంచి నీళ్ళిచ్చేడు.

మాష్టారివైపు చూసేను. "అదంతే సార్. ఇక్కడది మామూలే" నిర్ధారించేరు.

"అదేమిటి?" పొడిగించేను.

"మా స్కూల్సే తీసుకోండి. రిజల్ట్స్ సెంట్ పర్సెంట్ రావాలంటారు. టీచర్లుండరు. వసతులుండవు. అయినాగానీ సెంట్ పర్సెంట్ రిజల్ట్స్ వచ్చీయాలి. లేదో యింక్రిమెంట్ కట్. అటువంటప్పుడు ఏం చెయ్యాలి? ఎగ్జామ్ సెంటర్లో టీచర్లే ఏవో తిప్పలు పడాలి"

'ఔనా?' ఆశ్చర్యపోయేను.

రిజల్ట్స్ తెచ్చి యింక్రిమెంట్లు కాపాడుకోవడానికి టీచర్లు పడిన కష్టాలన్నిటినీ ఏకరువు పెట్టేరు. ఎగ్జామ్ సెంటర్లో అటెండరు నుండి చీఫ్ ఎగ్జామినర్ వరకు చేతులు తడపాల్సి వస్తుందట. అదంతా వార్డెన్ భరించాలట. యింత జరుగుతుంటే పత్రికలవాళ్ళు, పోలీసులు, విజిటింగ్ స్క్వాడ్‌లు వూరుకుంటారా? వాళ్ళనీ భరించాల్సింది వార్డెన్లే. మరి వాళ్ళెక్కడి నుండి తెస్తారు? అంటే రాని విద్యార్థుల్ని ఇంటూలుగా మార్చి, వచ్చిన పిల్లల కంచాల్లోంచి కూడేస్తారు. దీనంతటికీ పై అధికారుల సహాయ సహకారాలు ఎలాగూ తప్పనిసరి. పాపం వాళ్ళ పరిస్థితికి జాలేసింది నాకు.

"మేష్టారు, ఏటిలగొచ్చేరు?" ప్రసాదు ప్రక్కకొచ్చి నిలబడ్డారు.

"ఏం లేదు ప్రసాదు, సార్ యూనివర్సిటీ నుంచి వచ్చేరు. మన వూళ్ళ మీద అధ్యయనం చెయ్యడానికి. మాట్లాడడానికి కొంత మంది కావాలి"

"అందరూ కళ్ళానున్నారండి. పిలిపిస్తానుండండి" అని లేవబోయేరు.

"వద్దు మనమే అక్కడికి వెళ్దాం" అన్నాను.

"మీరా, అక్కడికా?" దూరం అన్నట్టు చూసాడు ప్రసాదు.

"... ... ..."

"అదో పెద్ద కథ సార్" అటు యిటు చూస్తూ మెల్లగా అన్నారు మాష్టారు.

"ఏమిటది?" అడిగేను కుతూహలంగా.

"చూద్దాం. పదండి" అంటూ లేచేరు. అతని వెంట అడుగులేసాను.

***

అడవి... ఎలా వుండేది?

యిప్పుడది ఆరిన నిప్పు.

కొండ?

కన్నీటి కుండ.

ఎటు చూసినా ఆలమందలతో కళకళలాడే ఈ ప్రాంతంలో పాలు దొరకవని నాన్న మాటల్లో తెలిసింది ఓ రోజు.

'ఎందుకు నాన్నా?' అని అడిగేను.

**రిజల్ట్స్ తెచ్చి యింక్రిమెంట్లు కాపాడుకోవడానికి టీచర్లు పడిన కష్టాలన్నిటినీ ఏకరువు పెట్టేరు. ఎగ్జామ్ సెంటర్లో అటెండరు నుండి చీఫ్ ఎగ్జామినర్ వరకు చేతులు తడపాల్సి వస్తుందట. అదంతా వార్డెన్ భరించాలట. యింత జరుగుతుంటే పత్రికలవాళ్ళు, పోలీసులు, విజిటింగ్ స్క్వాడ్‌లు వూరుకుంటారా?**

అప్పుడతను చెప్పేడు 'ఆవులకి పాలెవరూ తీయరని. ఆ పాలు తాగితే దూడకి అన్యాయం చెయ్యడమని, అది పాపమని యిక్కడివాళ్ళ నమ్మకమ'ని చెప్పేడు.

ఎంత గొప్ప భావమది?

ఈ నేల గొప్పదనం కదూ అది?

బాట పొలాల గట్ల మీంచి గెడ్డ దాటి కళ్లం చేరింది. కళ్లం చుట్టూ ప్రక్కలా నూర్చిన వరిగడ్డి. మధ్యలో రాశి పోసిన ధాన్యం. కుంచతో ధాన్యం కొలుస్తూ ఒక వయసు మళ్ళిన వృద్ధుడు. అతని చుట్టూ వూరి జనం.

గడ్డిపైన గంతులేస్తున్న పిల్లలు మాష్టార్ని చూసి పరుగులు తీసేరు. అది గమనించిన ఒకతను పలకరించేడు.

"నమస్తండీ మేస్టుగారు. రేపు పంపించేస్తానండి మా బాబుకి" అన్నారు పిల్లలకు పిలవడానికి వచ్చామేమోనని.

"ఏమయ్యా, మీ పిల్లల్ని బడికీ పంపించరు. పనీ నేర్పించరు. ఎలా బాగుపడతారు?" అంటూ కళ్ళంలోకి అడుగు పెట్టేము.

"పంటెలాగుంది?" అడిగేను.

"ఏం పంట బాబు, పడితె తుపాను, నేకపోతె సుక్క సినుకుండదు"

"చెక్‌డామ్ లాంటిదేమీ లేదా మీ వూరికి?"

"ఎందుకు లేదు, అల్లద, యిప్పసెట్టవతల రెండు గట్టులేస్సి వొదిలీసినారు"

"మీ వూళ్లో భూమి లేనోళ్ళు ఎంతమంది వుంటారు?"

"వొవ్వో... బోల్డుమంది"

"వున్నవాళ్ళకి పట్టాలున్నాయా?"

"... ... ..."

"ఈ పొలం ఎవరిది?"

"... ... ..."

నెట్‌లోంచి సేకరించిన సమాచారాన్ని బయటకు తీసేను.

ఒక నడివయస్సు వ్యక్తి మాష్టార్ని ప్రక్కకి పిలిచి తన అనుమానాల్ని అడగడం, మాష్టారు సమాధానం చెప్పడం గమనించేను. మెల్లగా కల్లంలోని వారందరికీ నేనెవరో తెలిసినట్టుంది.

నిశ్శబ్దమలముకుంది ఆ క్షణం.

కొలుస్తున్న కుంచాన్ని అలాగే వదిలి నా ఎదురుగా వచ్చి నిల్చున్నాడు ముసిలోడు. నా కళ్ళలోకి నిశితంగా చూసేడు.

"నిజమే. ఆ కళ్లు, ముక్కు... ఒకటే" గుస గుసలాడుతున్నట్టు నిర్ధారించేడు. "ఆ గురువొచ్చినట్టిగుంది' అతని మనసులోని మాటల్ని విన్నాను. అతని కళ్ళలో నాన్నని చూసేను నేను కలవాలనుకున్న వ్యక్తి అతనే అని తెలుసుకోవడానికి నాకెంతోసేపు పట్టలేదు. వంగి అతని కాళ్ళను కళ్ళకద్దుకున్నాను. నా భుజాలపై చేతులుంచి గుండెలకు హత్తుకున్నాడు.అతని గుండె చప్పుడు వినగలిగేను. దశాబ్దాల క్రితం నాన్న నడిచిన అడుగుల చప్పుడు వినబడుతోంది నాకు.

ఉద్యోగానికని యీ ప్రాంతానికొచ్చి వీళ్ళపై జరుగుతున్న దోపిడీని అరికట్టడానికి వూరూరా సంఘాలు పెట్టి చైతన్య దీపాలు వెలిగించిన వ్యక్తి, గెడ్డం గీసుకోవడం నుంచి బట్ట కట్టడం వరకు నేర్పి వీళ్ళకు నాగరికతను పరిచయం చేసిన వ్యక్తి, తను

నమ్మిన దానికోసం ప్రాణాలుపోగొట్టుకున్న శక్తి వీళ్ళ గుండెల్లో పదిలంగానే వున్నాడు.

"సెప్పు బాబు. ఏటిలగొచ్చేవు?" అడిగేడు తడి కళ్ళతో నా చేతిని వదలకుండానే.

చెప్పేను. అందరి కళ్ళలో ఆనందం. కుందిరిలో గడ్డి పరిచి నన్ను కూర్చోబెట్టేరు. కొబ్బరి బోండాలు దించి త్రాగమన్నారు. ఎదురుగా కూర్చున్నారంతా. అందరి కళ్ళలో నాపై ఆప్యాయత. నేను ప్రశ్నలడుగుతుంటే ఒక్కొక్కరూ సమాధానం చెప్తున్నారు.

ఆ వూళ్ళో చాలా మందికి భూమి లేదు. వున్న కొద్ది మందికి కొద్దిపాటి భూమి మాత్రమే వుంది. వుద్యమం ముగిసాక గిరిజనేతరుల నుంచి స్వాధీనం చేసుకుని గిరిజనులకి పంచిపెట్టిన భూమది. ఆ పంపకాల సమయానికి ఆ వూరివాళ్ళు చాలామంది జెయిల్లో వున్నారు. అప్పటికే ఆ వూరు మీద ఓ ముద్ర పడిపోయింది. అధికారులు ఆ చుట్టుప్రక్కల గ్రామాల వారికి అక్కడి భూమిని పంచేసేరు. ఆ వూరి వాళ్ళకి మాత్రం నామమాత్రంగా ఒకటి రెండెకరాలకి పట్టాలిచ్చి చేతులు దులుపుకున్నారు.

"ఆ వేల్టికి అడిగినోలెవులూ లేక మేము అన్నేయమైపోనాం బాబూ" అని నిట్టూర్చేడు ముసిలోడు.

భూమి లేనివాళ్ళకి కొండపోడే దారి. అది కూడా లేకపోతే కూలి పనులకెల్లడం. పోనీ 'అటవీ హక్కుల చట్టం' క్రింద పట్టాలేమైనా వచ్చాయా అంటే ఆ వూరు 'రిజర్వ్ ఫారెస్ట్' పరిధిలోకి రాదు. భూమి వున్న కొద్ది మందికి లాభాలేమైనా వున్నాయా అంటే అదీ లేదు. వ్యవసాయం మదుపులప్పుడు షావుకారి దగ్గర అప్పువాడతారు రైతులు. పండిన గింజలు యివ్వడానికి. అప్పు తీసుకున్నపుడు ధాన్యం రేటుగాని, జీడిపిక్కల రేటుగాని షావుకారే నిర్ణయించి అదే రేటుకి ముందే ఒప్పందం కుదుర్చుకుని యిస్తాడు. డబ్బు యిచ్చినపుడు బస్తారేటు నాలుగు వందలుంటే, పంట సమయానికి దాని రేటు వెయ్యి రూపాయలన్నమాట.

"ఇదన్యాయం కదా?" అన్నాను రాసుకుంటున్న పెన్నా పక్కన పెట్టి.

"తెలుసు బాబు. మరొక దార్నేదు. మరేటి సేత్తాం" అన్నారు.

"మరి బేంకులు లోన్లివ్వవా?"

"ఎందుకివ్వవు బాబు? అవిచ్చీలోపు మా కాలు సేతులు అరిగిపోయి, దమ్ములు టైమైపోద్ది. ఆ రోజు షావుకారి వంద రూపాయలు అప్పిచ్చి వడ్డీ కింద చింతపండు, చీపుర్లు, పసుపుకొమ్ములు, కందులు లాంటి సమస్త కొండపంటల్ని వసూలు చేసి చివరికి భూముల్నే కాజేయడం గుర్తొచ్చింది.

'అప్పటికీ యిప్పటికీ తేడా ఏమిటి?' నాలో గూడుకట్టుకున్న ప్రశ్న బయటికే వచ్చేసింది.

"నిజమేగా నిప్పుడేటి సెయ్యగలము?" నిస్సహాయతను వ్యక్తం చేసేరు.

"అది సరే. ఊరంతా ఒకేచోట వున్నారు. ఈ పొలమెవరిది?" అడిగేను తీగ లాగాలని.

నిశ్శబ్దం. ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు. కొంతసేపటికి ముసిలోడు ఏమాలోచించేడో గొంతు సవరించుకున్నాడు.

***

ఉద్యమం అణిచివేసే దశలో చాలా మందిని జెయిల్లో పెట్టింది ప్రభుత్వం. సుక్కు ముసిలోడు జైలు నుంచి తిరిగొచ్చే నాటికి భూముల పంపకం పూర్తైపోయింది. షావుకార్లు, సొండీలు అడవినొదిలి పట్టణాలకి పారిపోయేరు. వున్నవాళ్ళు నిస్సహాయంగా వుండిపోయేరు. భూ పంపకంలో ఆ వూరికి జరిగిన అన్యాయాన్ని ఎదిరించలేక దుఃఖాన్ని దిగమింగుకుందా వూరు.

కొన్నేళ్ళకి...

వూరికి కొత్తగా బడొచ్చింది. రోడ్డొచ్చింది. వీధులు సిమెంట్ రోడ్లయినాయి. ఆటోలు, జీపులు, మోటారుసైకిళ్ళ రాకపోకలు ఎక్కు

వారం రోజుల తర్వాత ఒక సాయంత్రాన ఒంటరిగా వచ్చింది సిరిమెల. తల్లి ఛీకొట్టింది. ఇంటికి రావద్దంటూ తలుపు మూసేసింది. సిరిమెల కుమిలి కుమిలి ఏడ్చింది. ఆమె దుఃఖాన్ని ఎవరూ పట్టించుకోలేదు. వూరు వెలేసింది ఆమెని. అప్పుడే సుక్కు చేరదీసేడామెని.

వయ్యేయి. పిల్లలు చదువుకుని టీచర్లు, సేల్స్ మేన్లు, పోలీసు కానిస్టేబుళ్ళు, రెవెన్యూ సెక్రటరీలు అయ్యేరు. మిద్దిళ్ళు స్లాబిళ్ళుగా మారేయి. ఆ స్లాబుల మీద డిష్ టీవీ గొడుగులు నిలబడ్డాయి. ఒకప్పుడు నాటుబళ్ళ మీదికి బస్తాలు మోయించి సరుకులు తీసుకువెళ్ళిన షావుకారి యిప్పుడు లారీని నేరుగా కళ్ళానికే తెచ్చి పంటల్ని సులభంగా మోసుకుపోతున్నాడు. కుర్రాళ్ళు జీలుగుకల్లు బదులు బీర్లు, సిగరెట్లు వాడుతున్నారు. కందికొత్తల సంబరాల్లో తుడుము డప్పుల బదులు టీవీ సినిమాలు నీలిచిత్రాలు.

ఎన్నో మార్పులు.

ఒకరోజు...

ఆ వూరి పిల్ల సిరిమెల కనపడలేదు. షావుకార్ల బాబు విజయ్ కూడా కనపడలేదు. వూరు గుసగుసలాడింది. తెల్లవారేక గొల్లుమంది సిరిమెల తల్లి. ఏడ్చి ఏడ్చి కూతుర్ని శాపనార్థాలు పెట్టింది.

వారం రోజుల తర్వాత ఒక సాయంత్రాన ఒంటరిగా వచ్చింది సిరిమెల. తల్లి ఛీకొట్టింది. ఇంటికి రావద్దంటూ తలుపు మూసేసింది. సిరిమెల కుమిలి కుమిలి ఏడ్చింది. ఆమె దుఃఖాన్ని ఎవరూ పట్టించుకోలేదు. వూరు వెలేసింది ఆమెని.

అప్పుడే సుక్కు చేరదీసేడామెని.

"తప్పు ఒక్క పిల్లదే కాదు. ఆడిది కూడా" అన్నాడు.

"అన్నా తప్పు సేసేనే. ఆడికి పెల్లె పిల్లలున్నారే" అని కన్నీరు పెట్టుకుంది నిజం తెలిసి.

"ఆ సంగతి ఆడితోని తొంగున్నపుడు ఎరగకపోనావే లం... కూతురుకనా" అంటూ ఆడిపోసుకున్నారు వూరంతా.

రెండు రోజులు గడిచేక వూళ్ళోకి అడుగు పెట్టేడు విజయ్. అందరిముందు తల వంచి నిలబడ్డాడు. సుక్కు ముసిలోడు అతన్ని నిలదీసేడు.

'తప్పే' అని ఒప్పుకున్నాడు.

'తప్పు' కట్టాలన్నారు.

'అలాగే' అని ఐదువేల నగదు, రెండు ఆవులు, ఒక మేక వూరికి 'తప్పు' క్రింద చెల్లించేడు.

విజయ్ సిరిమెల యింట్లోనే బస చేసేడు. కొండ వ్యాపారమూ మొదలుపెట్టేడు. మంచం పట్టిన సిరిమెల తల్లి కొన్నాళ్ళకి కన్ను మూసింది. ముసిల్దాని చావుతో ఆమె పేరనున్న భూమి కాస్త సిరిమెలకి సంక్రమించడంతో విజయ్ సంపాదన పెరిగింది. అతని వ్యాపారమూ వృద్ధిలోకొచ్చింది.

సిరిమెల యిపుడా యింట్లో పనిమనిషి. విజయ్ దృష్టిలో ఆస్తి సంపాదించే ఒక సాధనం మాత్రమే. ఆ విషయం వూళ్ళోవారికి అర్థమయ్యేసరికి సిరిమెల చిక్కి సగమయ్యింది. ఊరంతా ఆమె దుఃఖాన్ని పంచుకుంది. ఆమెకు ఓదార్పు అయ్యింది.

అప్పుడే...

సిరిమెల ఒక నిర్ణయం తీసుకుంది.

"ఏమిటిది?" అడిగేను.

"ఆ యమ్మి ఒక మాటన్నాది బాబు. దానికి వూరందరం కట్టుబడ్దాం. ఒకటై నిలబడ్డాం. అదేటంతే... దాని భూమి విజయ్ సాగు సెయ్యడానికి వీల్లేదని తెగేస్సి చెప్పింది. అన్నాళ్లా ఏటనలేకపోయిన మేము ఆ మాటతో ఆడిని గెంటేసేము. ఆ భూమి వూరుమ్మడి కొంద వుంచండని సెప్పింది సిరిమెల. అదిగొ అప్పుడు కాసి అందరం కలిసి సాగు సెస్తన్నామీ భూమి. పండిన గింజలు వూరి పనులకి వాడుతున్నాము. అందులో ఒక మడిసెక్క మాత్రం సుజాత తిండికి, మందుల కర్చులకి వాడుతున్నాము" సుక్కు ముసిలోడు ముగించేడు.

సిరిమెలను చూడాలనిపించింది. అదే మాటన్నాను. 'సరే' అన్నారు. అందరం లేచేము.

వూరి మధ్య వీధిలోని ఆమె యింటికి చేరేము. అలికిన మట్టి గడప మీద మంచం. మంచమ్మీద సిరిమెల... ఎముకల గూడులా. ఆమెతో మాట్లాడాలని మంచం దగ్గరికెళ్ళేను. కానీ ఆమె మాట్లాడే స్థితిలో లేదు.

ఒకరిని చూద్దానికొచ్చేను.

యిద్దరిని చూసి వస్తున్నాను.